www.sphoortipatrika.com APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth

విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి,
వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో
పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.

ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :15 | పేజీలు : 04 వెల రూ. 2/- | ఆదివారం 15-03-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 15 | PAGES : 04 PRICE : 2 | SUNDAY, 15 MARCH 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |

## మన్రేగా పథకాన్ని మోదీ భ్రష్టు పట్టించారు



❖మన్రేగా పథకాన్ని ప్రధాని మోడీ భ్రష్టు పట్టించారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.

❖అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వెదురుపాలెంలో ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు ఒక వరమని చెప్పారు.

మన్రేగా పథకాన్ని ప్రధాని మోడీ భ్రష్టు పట్టించారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు చేశారు.అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వెదురుపాలెంలో మిగతా 2లో

●ఒక్కో రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందించి అండగా నిలిచాం

●వ్యవసాయానికి అండగా త్వరలో ఏఐ అగ్రానమిస్ట్ సేవలు

●రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఏడాదిలో ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

●కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు.

●గౌహతీ నుంచి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతులతో కలిసి వర్చువల్ గా వీక్షించారు.

●"ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రైతులకు అండగా నిలుస్తున్నాం.

### గత పాలకులు తప్పులు చేసి గ్యాగ్ ఆర్డర్లు

# తెచ్చుకోవటం సిగ్గుచేటు

**అన్నదాతకు భరోసాగా కూటమి ప్రభుత్వం**

**46.85 లక్షల రైతుల ఖాతాల్లోకి రూ.2,670 కోట్ల జమ**



రాష్ట్రంలోని రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఏడాదిలో ప్రతి రైతుకు రూ.20 వేల ఆర్థిక సాయం అందించిన ఏకైక ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం సూరంపల్లిలో జరిగిన 'పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ' మూడో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. గౌహతీ నుంచి ప్రధాని మోదీ ప్రసంగాన్ని రైతులతో కలిసి వర్చువల్ గా వీక్షించారు. ప్రధానమంత్రితో కలిసి సీఎం రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతులకు మిగతా 2లో

## గ్యాస్ సరఫరాపై వదంతులు నమ్మొద్దు



▶▶సామాన్య భక్తులకు స్వామివారి దర్శనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

▶▶ఆమె సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి (సింహాద్రి అప్పన్న) వారిని దర్శించుకున్నారు.

సామాన్య భక్తులకు స్వామివారి దర్శనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే ప్రభుత్వ మిగతా 2లో

## పోర్టులకు దూరంగా ఉండండి

●యూఏఈ వాసులకు ఇరాన్ వార్నింగ్.. ముస్లిం దేశాలు ఏకం కావాలని పిలుపు

●గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది.




గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు కొనసాగిస్తోంది. దుబాయ్, బహ్రెయిన్ సహా పలు దేశాలపై దాడులకు దిగింది. ఈ నేపథ్యంలో పోర్టులకు దూరంగా ఉండాలని మిగతా 2లో

## త్వరలో భారత్‌కు వస్తానని సందేశం

● భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు.

● భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు.



భారత ప్రధాని నరేంద్ర మోదీపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తన అభిమానాన్ని చాటుకున్నారు. భారత్, భారత ప్రజల పట్ల తనకున్న ప్రేమను వ్యక్తం చేస్తూ, మిగతా 2లో

## ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన కిమ్

●ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో నార్త్ కొరియా ప్రయోగం కొత్త టెన్షన్‌కు దారితీసింది.

●జపాన్ సముద్ర జలాల్లోకి నార్త్ కొరియా బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది.




ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో నార్త్ కొరియా ప్రయోగం కొత్త టెన్షన్‌కు దారితీసింది. జపాన్ సముద్ర జలాల్లోకి నార్త్ కొరియా బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించింది. మిగతా 2లో

## వీళ్ల వల్ల రాష్ట్రానికి ఏం మేలు జరిగింది



❄బీఆర్ నాయుడు విషయంలో చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదు?: లక్ష్మీపార్వతి

❄డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వల్ల రాష్ట్రానికి ఏం మేలు జరిగిందని వైసీపీ మహిళా నాయకురాలు నందమూరి లక్ష్మీపార్వతి ప్రశ్నించారు.

❄రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై ఆమె మండిపడ్డారు.

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వల్ల రాష్ట్రానికి ఏం మేలు జరిగిందని వైసీపీ మహిళా నాయకురాలు నందమూరి లక్ష్మీపార్వతి ప్రశ్నించారు.రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, అత్యాచారాలపై ఆమె మండిపడ్డారు. మిగతా 2లో

●పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం.

●ఏ సమస్య ఉన్నా తనతో పంచుకోవచ్చని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.

●అల్లూరి జిల్లా నందిగరువులో పర్యటించిన ఆయన గిరిజనుల తో మాటామంతి నిర్వహించారు.

●వారి సమస్యలను అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్.. ప్రజల కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు.

●సరైన రహదారి లేక నందగరువు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తాను మాత్రం తట్టుకోలేకపోయానని చెప్పారు

●గిరిజనులు కష్టాలు చూసి రహదారి నిర్మాణానికి తాను ముందుకొచ్చానని పవన్ కళ్యాణ్ తెలిపారు.

●అంతకుముందు ఓనూరు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.

●గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కొళాయిని పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు.

### ఏ సమస్య ఉన్నా

# నాకు చెప్పొచ్చు

**గిరిజనులకు పవన్ కళ్యాణ్ భరోసా**

**మాట ఇచ్చాం.. పనులు చేస్తాం..**



ఏ సమస్య ఉన్నా తనతో పంచుకోవచ్చని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. అల్లూరి జిల్లా నందిగరువులో పర్యటించిన ఆయన గిరిజనుల తో మాటా మంతి నిర్వహించారు.ఈ సంద ర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్.. ప్రజల కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. సరైన రహదారి లేక నందగరువు గిరిజనులు తీవ్ర ఇబ్బం దులు పడ్డారని, గత ప్రభుత్వం పట్టించు కోలేదని, తాను మాత్రం తట్టుకోలేకపోయానని చెప్పారు. గిరిజనులు కష్టాలు చూసి రహదారి నిర్మాణానికి మిగతా 2లో

## పలాసలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం



⌘వైద్యుల బృందానికి మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందనలు

⌘53 ఏళ్ల తండ్రి 27 ఏళ్ల కుమారుడికి కిడ్నీ దానం చేయడాన్ని మంత్రి ప్రస్తుతించారు.

⌘కొండలు, కోనలతో అలరారే శ్రీకాకుళం జిల్లా పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రిగిన కిడ్నీ మార్పిడితో తండ్రి కుమారులిద్దరు కోలుకున్నారని, వైద్యుల బృందానికి నేతృత్వం వహించిన సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజ్ మంత్రికి వివరించారు.

వైద్యుల బృందానికి మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందనలు 53 ఏళ్ల తండ్రి 27 ఏళ్ల కుమారుడికి కిడ్నీ దానం చేయడాన్ని మంత్రి ప్రస్తుతించారు. మిగతా 2లో

### తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్..

# అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు

**గ్యాస్ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు**

●ఓటీపీ ఉంటేనే సిలిండర్..

●రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరిగింది.


● ప్రజలు ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.



రాష్ట్రంలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొనగా, మంత్రి నాదెండ్ల మనోహర్ మిగతా 2లో

### యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు

## సృష్టిస్తున్న కాంగ్రెస్



కాంగ్రెస్ విదేశీ శక్తుల కీలుబొమ్మ: ప్రధాని మోదీ

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్న ప్రస్తుత తరుణంలో, దేశ ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలను పణంగా పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు.

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్న ప్రస్తుత తరుణంలో, దేశ ప్రజల్లో అనవసర భయాందోళనలు సృష్టిస్తూ, కాంగ్రెస్ పార్టీ దేశ ప్రయోజనాలను మిగతా 2లో

### మీ రూ.3.27 లక్షల కోట్ల

# అప్పులకు లెక్కలివిగో

**హెరిటేజ్ మెషినరీ అప్‌గ్రేడ్ కోసం రూ.200 కోట్లు**

●అప్పులు రూ.1.05 లక్షల కోట్లేనని లేఖ ఇప్పించు..

●ఇరవై నెలల కూటమి పాలనలో కేవలం రూ.1.05 లక్షల కోట్ల అప్పులే చేశామని, ఏనాడూ నెట్ బారోయింగ్ సీలింగ్ (ఎన్బీసీ) అధిగమించలేదని చెబుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కి ఇవే మాటలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శితో రాయించి అధికారికంగా ప్రకటన విడుదల చేసే దమ్ముందా అంటూ కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని పేర్ని వెంకట్రామయ్య (నాని) సవాల్ చేశారు.



ఇరవై నెలల కూటమి పాలనలో కేవలం రూ.1.05 లక్షల కోట్ల అప్పులే చేశామని, ఏనాడూ నెట్ బారోయింగ్ సీలింగ్ (ఎన్బీసీ) అధిగమించలేదని మిగతా 2లో

## పోర్టులకు దూరంగా ఉండండి

యూఏఈ వాసులను ఇరాన్ హెచ్చరించింది.ఈ పోర్టులకు సమీపంలో దాడులకు దిగుతామని తెలిపింది. ఇక్కడి రహస్య మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా దాడి చేస్తామని హెచ్చరించింది. ఇకపై యుద్ధంలో ప్రమాదకర బాలిస్టిక్ మిస్సైల్స్ ఉపయోగిస్తామని వెల్లడించింది.అలాగే మరింత ప్రభావవంతమైన ఆయుధాల్ని కూడా వినియోగించబోతున్నామని, అవి భారీ విధ్వంసం సృష్టిస్తాయని ఇరాన్ తెలిపింది. ఈ యుద్ధాన్ని అమెరికాయే మొదలుపెట్టింది, తమను తాము రక్షించుకునేందుకు సిద్ధమని ఇరాన్ మరోసారి ప్రకటించింది. ఇండియాలోని ఇరాన్ ప్రతినిధి డా.అబ్దుల్ మాజిద్ మాట్లాడుతూ తాము దేశం కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడుతామన్నారు. శతృవుల ముందు లొంగిపోబోమని, యుద్ధం ముగిసేవరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్ దాడుల విషయంలో ముస్లిం దేశాలన్నీ ఒక్కటి కావాలని ఇరాన్ సైనిక దళాల ప్రతినిధి, బ్రిగేడియర్ జనరల్ అబాల్ఫజ్ షెకార్చి కోరారు.అమెరికా, జియోనిస్టులకు వ్యతిరేకంగా ముస్లిం దేశాలు ఏకతాటిపైకి రావాలని ఇరాన్ అధికార మీడియా ద్వారా విజ్ఞప్తి చేశాడు. ఇస్లామిక్ రిపబ్లిక్‌ను, ముస్లిం ప్రజలను నమ్మాలని, విశ్వాసం లేని, బహుదేవతారాధన కలిగిన, కపట చర్యలకు వ్యతిరేకంగా ముస్లి సమాజం అంతా సంఘీభావం తెలపాలని అబాల్ఫజ్ కోరాడు. అమెరికా, జియోనిస్టుల నాయకత్వాన్ని ఎదుర్కొనేందుకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశాడు.

## త్వరలో భారత్‌కు వస్తానని సందేశం

త్వరలోనే దేశంలో పర్యటించే అవకాశం ఉందని సూచనప్రాయంగా తెలిపారు. ఇవాళ జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్ 2026 సదస్సులో ట్రంప్ పంపిన ఈ సందేశాన్ని అమెరికాకు చెందిన మితవాద కార్యకర్త, ట్రంప్ విధేయురాలు లారా లూమర్ చదివి వినిపించారు.ఈ సదస్సులో పాల్గొన్న లారా లూమర్, తాను వేదికపైకి రావడానికి సుమారు గంట ముందు అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడానని సభికులకు తెలిపారు. ఈ సందర్భంగా ట్రంప్ చెప్పిన మాటలను ఆమె యథాతథంగా వివరించారు. “నాకు ఇండియా అంటే చాలా ఇష్టం. నేను మోదీని ఎంతగానో ఇష్టపడతానని దయచేసి వారికి తెలియజేయండి. ప్రధాని మోదీ ఒక అద్భుతమైన నాయకుడు, నా మంచి స్నేహితుడు. త్వరలోనే మరో పర్యటన కోసం నేను కచ్చితంగా భారత్‌కు వస్తానని భారత ప్రజలకు చెప్పండి” అని ట్రంప్ తనతో అన్నట్లు లూమర్ పేర్కొన్నారు.అంతర్జాతీయ సంబంధాలు, ప్రపంచ రాజకీయాలపై చర్చ జరుగుతున్న ఈ సదస్సులో లూమర్ చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షించాయి. ట్రంప్, మోదీ మధ్య ఉన్న బలమైన స్నేహబంధాన్ని ఈ సందేశం మరోసారి స్పష్టం చేసింది.గతంలో అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీ మధ్య ఉన్న స్నేహం ప్రపంచవ్యాప్తంగా పలుమార్లు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. ముఖ్యంగా 2020లో ట్రంప్ భారత పర్యటన సందర్భంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో లక్షలాది మంది ప్రజల మధ్య నిర్వహించిన 'నమస్తే ట్రంప్' కార్యక్రమం వారిద్దరి మధ్య ఉన్న వ్యక్తిగత బంధానికి నిదర్శనంగా నిలిచింది. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక భాగస్వామ్యం వంటి రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకుంటూ ఇరువురు నేతలు పలు సందర్భాల్లో ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు.

### ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన కిమ్

తమ దేశ సముద్ర జలాల్లోకి ఏకంగా 10 బాలిస్టిక్ క్షిపణులను ఉత్తర కొరియా ప్రయోగించినట్లు జపాన్ ప్రకటించింది. ఇప్పటికే ఉద్రిక్త వాతావరణం నెలకొన్న తరుణంలో ఈ ప్రయోగాలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి.అయితే ఈ క్షిపణి ప్రయోగ తర్వాత జపాన్ తమ పౌరులను అప్రమత్తం చేసింది. జపాన్ ప్రధాని మంత్రి కార్యాలయం ఎక్స్‌లో ఒక అధికారిక పోస్ట్‌ను ప్రచురించింది. 'నార్త్ కొరియా జపాన్ జలాల్లోకి అనుమానిత బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించింది. దీనిపై మరింత సమాచారం అందిస్తాం' అని పోస్ట్‌లో తెలిపింది. అయితే క్షిపణి ప్రయోగంపై పూర్తిపూర్తి స్థాయిలో విశ్లేషణ జరిపిన అనంతరం ఆ క్షిపణులు జపాన్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జలాల అవతల పడ్డాయని అధికారులు తెలిపారు. అయితే ప్రస్తుతం దక్షిణ కొరియా, అమెరికా సంయుక్త సైనిక విన్యాసాలు జరుపుతున్నాయి ఈ నేపథ్యంలో ఈ మిసైల్స్ ప్రయోగం ఆందోళన కలిగిస్తోంది.

## వీళ్ల వల్ల రాష్ట్రానికి ఏం మేలు జరిగింది

ఎమ్మెల్యేలే మహిళలపై దారుణాలకు పాల్పడటం సిగ్గేచేటని ధ్వజమెత్తారు. ఈ పాపాలను జనసేన కూడా పంచుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రం అత్యాచారాల ఏపీగా మారిందని విమర్శించారు. కళ్ల ముందే మహిళపై అఘాయిత్యాలు జరుగుతుంటే పోలీసులు సైతం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని లక్ష్మీపార్వతి ఆవేదన వ్యక్తం చేశారు.కిరణ్ రాయల్, అరవ శ్రీధర్, కోనేటి ఆదిమూలం, నసీర్ అహ్మద్, రవికుమార్ కూన ఇలా చెప్పుకుంటూ పోతే చాలా మంది మహిళలను వేధించారని లక్ష్మీపార్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు దేవుడే లేడన్న చంద్రబాబు నాయుడుముఖ్యమంత్రి అయ్యారని, తన తండ్రి సిగరెట్‌ను పూజ దీపంతో వెలిగిస్తాడని చెప్పిన పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం అయ్యారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు వీళ్లిద్దరూ మహిళలు అడ్డంపెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడురాసలీలల వీడియోలు బయటకు ఇప్పుడు వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఓ మహిళ తనకు జరిగిన అన్యాయంపై స్వయంగా లేఖ రాసినా చంద్రబాబు ఎందుకు పట్టించుకోలేదని లక్ష్మీపార్వతి ఆరోపించారు.కూటమి ప్రభుత్వంపై వైసీపీ ప్రధాన కార్యదర్శి లక్ష్మీపార్వతి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిపై వస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ... అలాంటి వ్యక్తులను పవిత్రమైన పదవుల్లో ఎలా నియమిస్తారని లక్ష్మీపార్వతి ప్రశ్నించారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. దేవుడితో ఆడుకోవడం సరికాదని, మహిళలకు అన్యాయం చేసిన వారికి చరిత్రలో ఎలాంటి గతి పట్టిందో గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. చంద్రబాబు తన రాజకీయ లబ్ధి కోసం మహిళలను అడ్డం పెట్టుకుంటున్నారని, ఇప్పుడు మేకతోలు కప్పుకుని మాట్లాడటం మానుకోవాలని హితవు పలికారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో మహిళల భద్రత పూర్తిగా గాలికి వదిలేశారని, కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అఘాయిత్యాలు విపరీతంగా పెరిగిపోయాయని లక్ష్మీపార్వతి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రం ప్రస్తుతం 'అత్యాచారాల ఆంధ్రప్రదేశ్'గా మారిపోయిందని, సామాన్యులే కాకుండా ప్రజాప్రతినిధులుగా ఉన్న కొందరు ఎమ్మెల్యేలు కూడా మహిళలపై దారుణాలకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. ఈ పాపాలను పంచుకోవడంలో జనసేన పార్టీ కూడా భాగస్వామి అవుతోందని విమర్శించారు. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేసి, వారిని కేవలం అధికార పార్టీ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని లక్ష్మీపార్వతి మండిపడ్డారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్ల ద్వారా మహిళలకు తక్షణ రక్షణ లభించేదని, కానీ నేడు ఆడపిల్లలను స్కూళ్లకు పంపాలన్నా తల్లిదండ్రులు భయపడే పరిస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

### పలాసలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

కొండలు, కోనలతో అలరారే శ్రీకాకుళం జిల్లా పలాసలోని కిడ్నీ రీసెర్చ్ సెంటర్ అండ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రిగిన కిడ్నీ మార్పిడితో తండ్రి కుమారులిద్దరు కోలుకున్నారని, వైద్యుల బృందానికి నేతృత్వం వహించిన సీనియర్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజ్ మంత్రికి వివరించారు.దేశంలోనే తొలిసారిగా గ్రామీణ నేపథ్యంలో అదికూడా గిరిజనులు నివసించే ప్రాంతంలో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగిందని రవిరాజ్ వెల్లడించారు. ఇదే స్ఫూర్తిని భవిష్యత్తులో కూడా కొనసాగించాలని, ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. వైద్యుల బృందంలో డాక్టర్ శరత్ జ్యోత్స్న, డాక్టర్ రాకేష్, శ్రీకాకుళం జెమ్స్ ట్రాన్స్‌ప్లాంటేషన్ సర్జన్ డాక్టర్ ఉమామహేశ్వరరావు ఉన్నారు

## గ్యాస్ సరఫరాపై వదంతులు నమ్మొద్దు

ప్రధాన లక్ష్యమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.ఆమె సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి (సింహాద్రి అప్పన్న) వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి దేవస్థానం అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం వేద పండితులు మంత్రికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా త్వరలో జరగనున్న అత్యంత వేడుకైన సింహాచలం చందనోత్సవం, వరాహ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం ఏర్పాట్లపై ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతేడాది సుమారు 1.20 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, ఈ ఏడాది ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భక్తులకు తాగునీరు, నీడ, క్యూలైన్ల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం విలేకరులతో మాట్లాడిన హోంమంత్రి, రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ సంక్షోభం తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు స్వయంగా ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని తెలిపారు. సోషల్ మీడియాలో కొంతమంది ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అటువంటి వదంతులను ప్రజలు నమ్మవద్దని మంత్రి అనిత విజ్ఞప్తి చేశారు.ఏపీలో గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

## మన్రేగా పథకాన్ని మోదీ భ్రష్టు పట్టించారు

ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేదలకు ఒక వరమని చెప్పారు. చేసిన పనికి కూడా డబ్బులు ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేశారని తెలిపారు. కొత్త నిబంధనలు పెట్టి ఉపాధి పనికి ఇబ్బందులు తెచ్చారన్నారు. ఇప్పుడు ఏకంగా మన్రేగా చట్టాన్ని రద్దు చేశారని తెలిపారు. VB G- RAM G అని పనికి రాని చట్టం తెచ్చారని పేర్కొన్నారు. మోదీ తెచ్చిన కొత్త చట్టం రాష్ట్రానికి భారంగా మారిందని షర్మిల విమర్శించారు.“రాష్ట్రం మీద 40 శాతం భారం మోపడం అన్యాయం. ఇప్పటికే రాష్ట్రం 12 లక్షల కోట్లు అప్పుల్లో ఉంది. జగన్, చంద్రబాబు పాలనలో రాష్ట్రం అప్పుల పాలు. కొత్త చట్టంతో రాష్ట్రం మీద 5 వేల కోట్ల భారం. 125 రోజులు పని కల్పన అనేది పచ్చి మోసం. సగటున 100 రోజుల పని పథకంలో 52 రోజులు కూడా ఇవ్వలేదు. రాష్ట్రంలో జాబ్ కార్డులు భారీగా తొలగించారు. గడిచిన ఏడాదిలో రాష్ట్రంలో 18.5 లక్షల జాబ్ కార్డులు తొలగించారు. ఉపాధి పనిపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే ఎందుకు కార్డులు తొలగిస్తారు?. పేదవాడికి పని ఇచ్చే పథకం ఎందుకు రద్దు చేశారు?. ఉపాధి పథకానికి పెట్టే 80 వేల కోట్లను కాంట్రాక్టర్లకు దోచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

# ఏ సమస్య ఉన్నా నాకు చెప్పొచ్చు

తాను ముందుకొచ్చానని పవన్ కల్యాణ్ తెలిపారు.అంతకుముందు ఓనూరు గ్రామంలో పవన్ కల్యాణ్ పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన నీటి కొళాయిని పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించారు. అలాగే స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన అక్కడ ఉన్న చిన్నారులతో సరదాగా ముచ్చటించారు.ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన హక్కుల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో శనివారం నిర్వహించిన 'గిరిజనులతో మాటామంతి' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, 'డోలి మోత'లతో ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామం నుంచి మార్పు మొదలు కావాలని, అందుకే ఈ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. 'సమస్యలు ఏవైనా రాత్రికి రాత్రే పరిష్కారం కావు. కానీ పరిష్కరించాలనే సంకల్పం మాకుంది. ప్రధానమంత్రి నిధులతోనే ఈ ప్రాంతంలో రోడ్ల నిర్మాణం సాధ్యమైంది. గత ప్రభుత్వంలో ఈ నిధులు ఏమయ్యాయో మీరు నాయకులను నిలదీయాలి. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటికే 460 కిలోమీటర్ల మేర రహదారులు నిర్మించాం. పార్టీలతో సంబంధం లేకుండా నిధులు కేటాయిస్తున్నాం. నాయకులకు ఈ ప్రాంతాలకు రావాలంటేనే భయం. కానీ, నేను ప్రజల కోసం పనిచేసే వ్యక్తిని కాబట్టి ఎవరికీ భయపడను. మీ సమస్యలు తెలుసుకోవడానికి ముందుకు వచ్చానని' ఆయన అన్నారు.నందిగరువు గ్రామస్తుల విన్నపం మేరకు కొత్త పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, 1.6 కిలోమీటర్ల మేర నూతన రోడ్డు నిర్మాణంతో పాటు గ్రామంలో మ్యాజిక్ డ్రైన్లు మంజూరు చేశారు. అలాగే, సుమారు 3 వేల గ్రామాలకు తాగు నీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధికి కీలకమైన జీవో నెంబర్ 3 పునరుద్ధరణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని భరోసా ఇచ్చారు.జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అత్యంత వినూత్నంగా, అర్థవంతంగా నిర్వహించారు.ఆర్భాటపు వేదికలు, భారీ హోర్డింగులు, డీజేల హోరుకు దూరంగా.. పచ్చని ప్రకృతి ఒడిలో, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామాల మధ్య ఈ వేడుకలు జరిగాయి. పాడేరు నియోజకవర్గంలోని ఓనూరు, నందిగరువు వంటి గ్రామాల్లో గిరిపుత్రులతో మమేకమై, స్వయంగా పార్టీ జెండాను ఆవిష్కరించి పవన్ కళ్యాణ్ తన నిరాడంబరతను చాటుకున్నారు.కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ఈ పర్యటనను ప్రగతి ప్రణాళికల పరిశీలన కు వేదికగా మార్చుకున్నారు. పీఎం జన్ మన్ పథకం కింద నిర్మించిన రోడ్లను సుమారు 2.4 కిలోమీటర్ల మేర కాలినడకన పర్యవేక్షించి, పనుల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ అందుతున్న తాగునీటి సౌకర్యాన్ని బిందెతో నీటిని పట్టి మరీ పరీక్షించారు. మారుమూల ప్రాంతాలకు అభివృద్ధి ఫలాలను అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి గిరిజన బిడ్డలతో కలిసి ప్లకార్డుల ద్వారా ధన్యవాదాలు తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఉపాధి కల్పనపై పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఓనూరులోని అంగన్వాడీ కేంద్రం, మండల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి చిన్నారులకు స్టేషనరీ కిట్లు, గర్భిణులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. పాఠశాల భవనాల మరమ్మతులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేయడమే కాకుండా, కొత్తపాలెం వంటి గ్రామాలకు రోడ్డు, తాగునీటి సౌకర్యాలను స్పాట్‌లోనే మంజూరు చేసి తనదైన ప్రజా పాలన ను రుచి చూపించారు. గిరిజనుల వినతులను స్వీకరిస్తూ, ఇది కూటమి ప్రభుత్వం.. సమస్య చెబితే వేధించే రకం కాదు, పరిష్కరించే ప్రభుత్వం అని వారికి భరోసా ఇచ్చారుగిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం అభివృద్ధికి , యువతకు ఉపాధి పెంచేందుకు సరికొత్త ప్రణాళికలను అధికారులకు దిశానిర్దేశం చేశారు. రోడ్లకు ఇరువైపులా పండ్ల తోటల పెంపకం, బ్యాంబూ కాటేజీల నిర్మాణం ద్వారా గిరిజనుల ఆదాయం పెంచాలని సూచించారు. ఆవిర్భావ దినోత్సవం అంటే కేవలం సంబరం మాత్రమే కాదు, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే బాధ్యత అని నిరూపిస్తూ పవన్ కళ్యాణ్ సాగించిన ఈ మన్యం పర్యటన రాజకీయ వర్గాల్లో ప్రశంసలు అందుకుంటోంది.గుంజుకునేందుకు కాదని అన్నారు. పేదలతో శత్రుత్వం పెంచుకుంటే మళ్లీ ఎవరైనా అధికారంలోకి వస్తారా? అని ప్రశ్నించారు. ఇది భవిష్యత్ తరాల కోసం చేస్తున్న అభివృద్ధి అని, ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యమని పేర్కొన్నారు. దాదాపు 115 సంవత్సరాల కిందట అప్పటి నిజాం నవాబు ఎంతో దూరదృష్టితో చేసిన మంచి పనుల్లో కనీసం మనం పది శాతం కూడా చేయకుండా ఈ నగరాన్ని అలాగే వదిలేద్దామా? అని ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో 'మూసీ ఇన్‌వైట్'పేరుతో ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. తర్వాత ప్రజా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పర్యావరణవేత్తలు, మేధావులు, పలు సంస్థల కన్సల్టెంట్లను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. అక్రమ సంపాదునతో ప్రతీనెలా రూ.5 కోట్లు వ్యయం చేస్తూ సోషల్ మీడియాలో దు?రష్ప్రచారం చేస్తున్నారు. మూసీ బ్యూటిఫికేషన్.. లూటిఫికేషన్ అంటున్నారు. నిజానికి గాంధీ విగ్రహానికి అయ్యే వ్యయం రూ.75 కోట్లు మాత్రమే. ఈ ప్రాజెక్టు మొత్తం 55 కిలోమీటర్లు కాగా.. తొలిదశలో గాంధీ సరోవర్ వరకు 21 కిలోమీటర్ల అభివృద్ధికి అయ్యే వ్యయం కేవలం రూ.7 వేల కోట్లు మాత్రమే. మహాత్ముడి సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై లేదా? మన చరిత్రను తిరిగి రాసుకునే అవకాశాన్ని మనం వదులుకుందామా? దేవతలు యజ్ఞాలు చేసినపుడు రాక్షసులు భగ్నం చేసే ప్రయత్నం చేశారు. సుబాహు, మారీచుడు అడ్డుకునే ప్రయత్నం చేస్తే లోక కళ్యాణం కోసం చేసే యజ్ఞం ఆగిందా? లోకకళ్యాణం కోసం చేసే పనులకు సహకరించక పోయినా పరవాలేదు. కానీ అడ్డుకునే ప్రయత్నం మాత్రం చేయొద్దు..' అని సీఎం విజ్ఞప్తి చేశారు.

# గత పాలకులు తప్పులు చేసి గ్యాగ్ ఆర్డర్లు తెచ్చుకోవటం సిగ్గుచేటు

రూ.2,670 కోట్లను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. “ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లుగా రైతులకు అండగా నిలుస్తున్నాం. కేంద్రం ఇచ్చే రూ. 6 వేలకు తోడు, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20 వేలు ఈ ఏడాది రైతులకు అందించాం. గత ప్రభుత్వం కేవలం రూ.7,500 ఇచ్చి చేతులు దులుపుకుంటే, మేము ఆ మొత్తాన్ని రెట్టింపు కంటే ఎక్కువ చేసి ఇస్తున్నాం. ఈ ఒక్క విడతలోనే రాష్ట్ర వాటాగా రూ. 1,874 కోట్లు విడుదల చేశాం.” మొత్తం మూడు విడతల్లో 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.8,985 కోట్లు జమ చేశాం. వచ్చే వారం రోజుల్లో ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతిధులు వచ్చి మీ యోగక్షేమాల్ని అడిగి తెలుసుకుంటారు. ప్రస్తుతం యుద్ధ ప్రభావం వల్ల అరటి, గుడ్లు లాంటి వ్యవసాయ, పౌల్ట్రీ ఉత్పత్తులకు ఇబ్బంది ఏర్పడుతోందని.. ప్రత్యామ్నాయ మార్కెట్ల లను పరిశీలిస్తున్నామని అని ముఖ్యమంత్రి అన్నారు.

అగ్రిటెక్ - భవిష్యత్ వ్యవసాయం

“నేను రైతు బిడ్డను, వ్యవసాయంపై నాకు పూర్తి అవగాహన ఉంది. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు సాగునీరు అందించి వ్యవసాయాన్ని సుస్థిరం చేశాం. ఇప్పుడు రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి కంకణం కట్టుకున్నాం. గత పాలకుల నిర్లక్ష్యంతో డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయేలా చేశారు. ఇప్పుడు మళ్ళీ రూ.1000 కోట్లతో దానిని నిర్మిస్తున్నాం. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తాం. వ్యవసాయంలో ఆధునీకరణ తీసుకురావడమే మా లక్ష్యం. డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లడం, డ్రిప్ ఇరిగేషన్ వంటి సాంకేతికతను ప్రోత్సహిస్తున్నాం. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తరహాలో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు చేయబోతున్నాం. ఇది రైతులకు ఆధునిక సాగు పద్ధతుల్లో మెరుగైన సలహాలిస్తుంది. అలాగే ఏలూరు జిల్లాలో 500 ఎకరాల్లో కోకో సిటీ ఏర్పాటు చేస్తాం. మేము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తెచ్చాం. కేవలం ఆర్థిక సాయమే కాకుండా, 47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నాం. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ను రూ. 1.50 కే ఇస్తున్నాం. సంక్షేమ పథకాలైన తల్లికి వందనం, స్త్రీ శక్తి, ఉచిత గ్యాస్ సిలిండర్లను తప్పకుండా అమలు చేస్తున్నాం.” అని ముఖ్యమంత్రి అన్నారు.

ధార్మిక సంస్థల పవిత్రతపై రాజీ లేదు

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి గత పాలకులు ఘోర తప్పిదం చేశారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. తప్పులు చేసి, పాపాలు చేసి, వాటి గురించి ఎవరూ మాట్లాడకూడదని కోర్టులకు వెళ్లి గ్యాగ్ ఆర్డర్లు తేవడం అలవాటుగా మార్చుకున్నారని ఆక్షేపించారు. వివేకా హత్య విషయంలోనూ ఇలాగే చేశారని .. తప్పు చేసిన వారు ప్రజల ముందు దోషులుగా నిలబడక తప్పదని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ బాలశౌరి, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు హాజరయ్యారు.పూర్తి చేసి సిద్దిపేట జిల్లాలో సుమారు లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు సృష్టించుకోవడం జరిగిందన్నారు. ప్రతీ యాసంగిలోనూ కాలువల ద్వారా చెరువులు, కుంటలు, వాగులు, చెక్ డ్యాములు, నేరుగా ఆయకట్టు ద్వారా నీళ్లు అందించి రైతులకు ఎంతో మేలు చేసినట్లు తెలిపారు. దీని ఫలితంగా పంట దిగుబడి సైతం భారీగా పెరిగిందన్నారు.కానీ 2023 తర్వాత ఈ రిజర్వాయర్లను నిర్లక్ష్యానికి గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 27 నెలలుగా నేటికీ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 27 నెలల్లో ఒక్క గజం కాలువ తవ్వ లేదన్నారు. మైనర్, సబ్ మైనర్ కాలువల నిర్మాణానికి భూసేకరణ చేపట్టాల్సి ఉందని ఈ విషయంపై పలుమార్లు లేఖల రూపంలో, ఫోన్ల ద్వారా, వ్యక్తిగతంగానూ కలిసి వివరించానని లేఖలో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నినాదం ప్రకారం “తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు” అనే పదం సిద్దిపేట జిల్లాలో సాధ్యమవుతుందన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా అన్నపూర్ణ(అంతగిరి) రిజర్వాయర్ ప్యాకేజ్-10కి సంబంధించి రూ.15కోట్లు, రంగనాయకసాగర్ (ప్యాకేజీ-11) కొరకు రూ.15 కోట్లు కేటాయించాలని కోరారు. రూ.30కోట్ల రూపాయలతో భూసేకరణ పూర్తయితే అదనంగా లక్ష ఎకరాల కొత్త ఆయకట్టు పెరుగుతుందన్నారు. వెంటనే కాలువల నిర్మాణానికి భూసేకరణ చేపట్టేందుకు రూ. 30 కోట్ల నిధులు మంజూరు చేయాలని రైతుల పక్షాన విజ్ఞప్తి చేశారు.సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రేవంత్‌రెడ్డికాదు.. గోబెల్స్ రెడ్డి' అని దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు.

# తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్.. అలా చేస్తే కఠిన చర్యలు తప్పవు

జూమ్‌లో పాల్గొన్నారు. ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, సివిల్ సప్లై అధికారులు ఈ భేటీకి హాజరయ్యారు. సమావేశం అనంతరం మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలు ప్యానిక్ అవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా యుద్ధం కారణంగా గ్యాస్ సరఫరాలో కొంత ఇబ్బంది ఏర్పడుతోందని మంత్రులు తెలిపారు. కానీ, రాష్ట్రంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా యాక్షన్ టీమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఇండియాలో గ్యాస్ ప్రొడక్షన్‌ను పెంచిందన్నారు. హాస్పిటల్స్, హాస్టల్స్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని వివరించారు. డొమెస్టిక్ సిలిండర్లు ఎక్కడా ఎఫెక్ట్ కాకుండా చూస్తున్నామని మంత్రులు వెల్లడించారు. ప్రజలు గ్యాస్ రాదేమోనని ఆందోళనతో 70 - 80 శాతం ముందస్తు బుకింగ్‌లు చేస్తున్నారని మంత్రులు వివరించారు. అందువల్ల అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామాల్లో 45 రోజుల వరకు బుకింగ్ సమయం పడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకే గ్రామాల్లో డబుల్ సిలిండర్ విధానం 32 రోజుల్లో సప్లై చేస్తున్నారని చెప్పారు.ఆయిల్ కంపెనీల ప్రతినిధులకు బ్లాక్ మార్కెటింగ్ చేస్తే ఊరుకోమని సీరియస్ వార్నింగ్ ఇచ్చామని తెలిపారు. ఓటీపీ లేకుండా సిలిండర్ ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఆల్టర్నేటివ్ సప్లై చైన్‌లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రులు తెలిపారు. హోటల్స్‌ను రొటేషన్ పద్ధతిలో ఓపెన్ చేయాలని అసోసియేషన్ సభ్యులు విజ్ఞప్తి చేశారన్నారు. టైమింగ్స్ తగ్గించడం కూడా దీనిలో భాగమని చెప్పారన్నారు. గతంలో చంద్రబాబు చెప్పిన పైప్‌డ్ గ్యాస్ ఇప్పుడు నగరాల్లో వరంగా మారిందని అన్నారు.ఎక్కడైనా సిలిండర్ బుకింగ్ ఆన్‌లైన్‌లోనే జరగాలని, ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానం అమలు చేయాలని ఆయిల్ కంపెనీలకు సూచించామని మంత్రులు తెలిపారు. ప్రజల నష్టం, కష్టాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని చెప్పారు. గతంలో బొగ్గుతో నడిపే బట్టీలు తిరిగి ప్రారంభిస్తున్నామని హోటల్ యజమానులు చెబుతున్నారని అన్నారు. స్టాండర్డ్ మెనూ ప్రకారం సర్వ్ చేయాలని చాలా హోటల్స్ నిర్ణయించాయని వివరించారు. అధిక ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. దేవాలయాల్లో ప్రసాదాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం వల్లే ప్యానిక్ రియాక్షన్ ఏర్పడుతోందని, బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు హెచ్చరికలు జారీ చేశారు.రాష్ట్రంలో గ్యాస్ సరఫరా పరిస్థితులపై మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు శనివారం విజయవాడలోని పౌరసరఫరాల శాఖ భవన్‌లో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారుఈ సమావేశానికి పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో పాటు ఆయిల్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలో గ్యాస్ కొరత లేకుండా చూసేందుకు కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ, క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు.

## మీ రూ.3.27 లక్షల కోట్ల అప్పులకు లెక్కలివిగో


చెబుతున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ఇవే మాటలను ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శితో రాయించి అధికారికంగా ప్రకటన విడుదల చేసే దమ్ముందా అంటూ కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని పేర్ని వెంకట్రామయ్య (నాని) సవాల్ చేశారు.తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కూటమి అధికారంలోకి వచ్చాక రూ.3.27 లక్షల కోట్ల అప్పులు చేసినట్టు పేర్ని నాని కాగ్ లెక్కలతో వివరించారు. ఎన్బీసీ దాటి అప్పులు చేయలేదని పయ్యావుల పచ్చి అబద్ధం చెప్పాడని కాగ్ వెబ్‌సైట్ సాక్షిగా ఆయన నిరూపించారు. మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినట్టు కూటమి అప్పులు రూ. 1.05 లక్షల కోట్లని వారం రోజుల్లో నిరూపించలేకపోతే అబద్ధాల కేశవ్ అని నేమ్ బోర్డు మార్చుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్ర అప్పులపై అసెంబ్లీ, మండలిలో తప్పుడు సమాచారం ఇచ్చిన సంబంధిత అధికారులపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ), మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్సెస్ మంత్రి అయిన ప్రధానికి ఫిర్యాదు చేయనున్నట్టు చెప్పారు. చంద్రగిరిలో ఉన్న చంద్రబాబు కుటుంబ సంస్థ హెరిటేజ్ యూనిట్‌లో మెషినరీ అప్‌గ్రేడేషన్ కోసం ప్రభుత్వం రూ.200 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై ఆయన మండిపడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రజలకు ఏం ప్రయోజనం ఉంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర అప్పులపై పచ్చి అబద్ధాలతో వైఎస్ జగన్ మీద మరోసారి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తప్పుడు ప్రచారానికి పూనుకున్నాడు. పేరుకి ఆర్థికశాఖ మంత్రేకానీ నోటి మాటలతో ఇష్టమొచ్చినట్టు మాట్లాడే ఆయన, తాను చేసిన ఆరోపణలు ఏ ఒక్కదానికీ ఆధారాలు చూపించే ధైర్యం చేయలేదు. ఈ అబద్ధాల అప్పుల మంత్రి ఏ ఒక్కరోజూ డాక్యుమెంట్ ఎవిడెన్స్‌తో మాట్లాడలేదు. వైఎస్ జగన్ పాలనలో ఆర్థిక విధ్వంసం జరిగిందనడానికి ఆయన దగ్గరున్న ఆధారాలుంటే చూపించాలి కదా. వైఎస్ జగన్ ప్రెస్‌మీట్‌లో చెప్పినవన్నీ అబద్ధాలని తేల్చేసిన పయ్యావుల.. ఏయే అంశాలు అబద్ధాలు చెప్పారు, వాటికి సంబంధించి నిజమైన ఆధారాలు దగ్గరుంటే బయటపెట్టాలి.20 నెలల పాలనలో మా ప్రభుత్వం చేసింది కేవలం రూ.1.05 లక్షల కోట్ల అప్పేనని, కానీ వైయస్ జగన్ గారు రూ. 3.20 లక్షల కోట్ల అప్పులు చేసినట్టు చెప్పారని పయ్యావుల చెబుతున్నాడు. కానీ కరెక్టుగా చెప్పాలంటే ఆ అప్పు రూ. 3,27,370.37 కోట్లు. (రూ. 3.27 లక్షల కోట్లు). కాగ్ లెక్కల ప్రకారం 2024-25లో బడ్జెట్ బారోయింగ్స్ రూ.81,082.51 కోట్లని వెబ్‌సైట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. కానీ దానికి పయ్యావుల మాత్రం రూ.69 వేల కోట్లేనని పచ్చి అబద్ధం చెబుతున్నాడు. ఏప్రిల్ 1, 2025 నుంచి 2026 జనవరి 31నాటికి బడ్జెట్ బారోయింగ్స్ రూ. 87,674.04 కోట్లని కాగ్ వెబ్‌సైట్ చెబుతోంది.అంటే, ప్రత్యక్షంగా ప్రభుత్వం నుంచి తీసుకున్న అప్పులు రూ. 1.70 లక్షల కోట్లు. ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చి వివిధ కార్పోరేషన్ల ద్వారా తీసుకొచ్చిన అప్పులు మరో రూ. 89,026.82 కోట్లు.


# యుద్ధం ఎఫెక్ట్‌పై భయాందోళనలు సృష్టిస్తున్న కాంగ్రెస్

పణంగా పెడుతోందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. అస్సాంలోని సిల్చార్ వేదికగా శనివారం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ వైఖరిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.భారతదేశం సాధిస్తున్న వేగవంతమైన వృద్ధిని జీర్ణించుకోలేకపోతున్న కొన్ని అంతర్జాతీయ శక్తుల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ ఒక కీలుబొమ్మగా మారుతోందని ప్రధాని ఆరోపించారు. 'ప్రస్తుతం ప్రపంచమంతటా యుద్ధ వాతావరణం నెలకొంది. ఇటువంటి క్లిష్ట సమయంలో దేశ ప్రజలపై ఆ ప్రభావం పడకుండా తమ ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. అయితే బాధ్యతాయుతమైన రాజకీయ పక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్.. దేశంలో అలజడి సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. దేశం ఇబ్బందుల్లో చిక్కుకోవాలని, తద్వారా మోదీని నిందించవచ్చని వారు ఆశిస్తున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ప్రధాని మోదీ శనివారం ఈశాన్య రాష్ట్రాల కనెక్టివిటీని మెరుగుపరిచే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు రూ. 22,860 కోట్ల భారీ వ్యయంతో నిర్మించనున్న 'షిల్లాంగ్-సిల్చార్ కారిడార్'కు భూమిపూజ చేశారు. 166 కిలోమీటర్ల మేర సాగే ఈ గ్రీన్ ఫీల్డ్ ఫోర్-లేన్ హై స్పీడ్ కారిడార్ పూర్తయితే, గౌహతి నుంచి సిల్చార్ మధ్య ప్రయాణ సమయం ప్రస్తుతం ఉన్న 8.5 గంటల నుండి కేవలం 5 గంటలకు తగ్గుతుంది. ఇదేవిధంగా ప్రధాని మోదీ సిల్చార్‌లోని చీఎ-306 పై నిర్మించే ఎలివేటెడ్ కారిడార్‌కు భూమిపూజ చేశారు.అలాగే కరీంగంజ్ జిల్లాలోని పత్తర్‌కండి వద్ద కొత్త వ్యవసాయ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అస్సాంలో వ్యవసాయ విద్య, పరిశోధనలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కళాశాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, విపక్షాలు కేవలం విమర్శలకే పరిమితమవుతున్నాయని ప్రధిన మోదీ అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.23,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22,864 కోట్లతో సిల్చార్-మేఘాలయలోని షిల్లాంగ్ మధ్య నిర్మించనున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు'ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైంది. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు.

## బంటుపల్లిలో నామకరణ వేడుక...


# గ్రామ ప్రజల మధ్య వైకుంఠం జ్యోతి





- గ్రామస్తుల నుంచి ఘన స్వాగతం
- కుటుంబ వేడుకలో పాల్గొని ఆశీస్సులు అందించిన నాయకులు
- గ్రామ ప్రజలతో మమేకమైన నాయకత్వం
- భారీగా హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు

**హోళగుంద, మార్చి 14 (స్ఫూర్తి పత్రిక):** ఆలూరు నియోజకవర్గం పరిధిలోని బంటుపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన నామకరణ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. గ్రామ నాయకుడు ఈడిగ శ్రీరాములు కుటుంబానికి చెందిన మనుమరాలి నామకరణ వేడుకకు ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్, యువ నాయకులు డాక్టర్ వైకుంఠం సాయి దినేష్, ఎన్ఆర్ఐ వైకుంఠం సాయి శ్రీరాములు కూడా హాజరై కుటుంబ సభ్యులను అభినందించారు. గ్రామ ప్రజలు మరియు స్థానిక నాయకులు అతిథులకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. నామకరణ వేడుక సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కుటుంబ సభ్యులు సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారికి పేరు పెట్టి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు చిన్నారికి ఆశీస్సులు అందిస్తూ ఆమె ఆరోగ్యంగా, సంతోషంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గ్రామ ప్రజలతో మమేకమై పలకరించారు. గ్రామస్తులు తమ సమస్యలను నాయకులకు తెలియజేయగా, అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు. గ్రామంలో జరిగే సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజలతో సన్నిహితంగా ఉండడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కుటుంబ వేడుకలు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి పరస్పర బంధాలను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. బంటుపల్లి గ్రామ ప్రజలు నాయకుల రాకతో ఆనందం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు కార్యక్రమానికి హాజరై వేడుకను మరింత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్, చిప్పగిరి మాజీ జడ్పీటీసీ మీనాక్షి నాయుడు, హోళగుంద సొసైటీ చైర్మన్ హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటస్వామి గౌడ్, మల్లికార్జున గౌడ్, గిడ్డయ్య గౌడ్, రామదాస్ గౌడ్, ఆకుల వీరేష్, కప్పట్రాళ్ల మల్లికార్జున, కో కన్వీనర్ రాజసాహెబ్, రాజుగోపాల్ గౌడ్, బండపల్లి శ్రీనివాసులు, సర్పంచ్ నాగరాజు గౌడ్, వెలమకూరు భాస్కర్, చిన్న రామప్ప, శేషిరెడ్డి, నాగేంద్ర గౌడ్, సంజప్ప, బండ్ల రాజశేఖర్, వన్నూర్ గుడిమిరాళ్ల, కౌలుట్ల బోగిమి కృష్ణమూర్తి, నక్క బాలకృష్ణ, మాచపురం సురేష్, అలారుదిన్నె విజయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## పదో తరగతి పరీక్షలకు కర్నూలు

# జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత

- పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలు
- మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా పోలీసుల ప్రత్యేక చర్యలు
- జిరాక్స్ సెంటర్లు మూసివేత, స్ట్రాంగ్ రూమ్‌లకు పటిష్ట భద్రత
- అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే 112కు సమాచారం ఇవ్వాలి


**కర్నూలు, మార్చి 14 (స్ఫూర్తి పత్రిక):** ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా మరియు సజావుగా జరిగేలా పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, ప్రశ్నాపత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలను పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్తున్నప్పుడు, అలాగే సమాధాన పత్రాలను తిరిగి తరలించే సమయంలో కూడా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 144 అమలులో ఉండడంతో పరీక్షా కేంద్రాల ఆవరణలో అనవసరంగా ఇతర వ్యక్తులు గుమికూడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరీక్షల సమయంలో కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను కూడా తాత్కాలికంగా మూసివేయాలని సూచనలు ఇచ్చినట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అవసరానికి అనుగుణంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవకతవకలు, మాస్ కాపీయింగ్ లేదా మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా విద్యాశాఖ సహా ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేకంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా చేపట్టినట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి హాజరు కావాలని, తల్లిదండ్రులు కూడా ఈ విషయంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రాలలో విధులు నిర్వహించే సిబ్బంది మరియు విద్యార్థులు పరీక్షల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఎవరైనా మాస్ కాపీయింగ్ లేదా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడినా, లేదా అలాంటి చర్యలకు సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఏ పరీక్షా కేంద్రం వద్ద అయినా అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే డయల్ 112 లేదా 100కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.




## ప్రధానోపాధ్యాయుడిపై అవినీతి ఆరోపణలు...

# చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్

- కౌతాళం మండలంలో విద్యాశాఖ అధికారుల తీరుపై ప్రశ్నలు
- 25 రోజులుగా ఫిర్యాదులు చేసినా చర్యలు లేవని ఆరోపణ
- విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్న ఆందోళన
- స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన హెచ్చరిక




**కౌతాళం, మార్చి 14 (స్ఫూర్తి పత్రిక):** కౌతాళం మండలంలో ఒక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిపై అవినీతి ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. ఈరేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ సదరు ప్రధానోపాధ్యాయుడిపై గత కొంతకాలంగా అవినీతి, అక్రమాల ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఈ విషయంపై ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. గత 25 రోజులుగా సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అక్షరాస్యతలో వెనుకబడిన ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ ఇలాంటి ఆరోపణలు విద్యా వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి పరిస్థితిని పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఒకవేళ సమస్యపై స్పందన లేకపోతే తదుపరి దశలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు హనుమేష్, సాయి వర్మ, స్వామి, గోవిందు, భీమయ్య, ఐనూర్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలను తప్పుదోవ పట్టించేలా జగన్ కుట్రలు చేస్తున్నారు: యామినీ శర్మ

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పాలనపై వైసీపీ చేస్తున్న విమర్శలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీ శర్మ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వైసీపీ అధినేత జగన్ కుట్రలు పన్నుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. తన రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై జగన్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆమె విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సర్వనాశనం చేశారని యామినీ శర్మ మండిపడ్డారు.

## గ్రామ దేవర ఉత్సవాల్లో భాగంగా

# మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్

- ఈ నెల 21 వరకు జట్ల నమోదు
- 22న ప్రారంభ మ్యాచ్‌లు, 23న ఫైనల్




**హోళగుంద, మార్చి 14 (స్ఫూర్తి పత్రిక):** హోళగుంద మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో గ్రామ దేవతలు శ్రీ బంగారమ్మ దేవి, కొల్లపురమ్మా దేవి, సుంకాలమ్మ దేవిల దేవర ఉత్సవాల సందర్భంగా యువతను ప్రోత్సహించే ఉద్దేశంతో మండల స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కబడ్డీ పోటీలలో పాల్గొనదలచిన జట్లు ఈ నెల 21వ తేదీ లోపు తమ పేర్లను నిర్వాహకుల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీలు ఈ నెల 22వ తేదీ ఆదివారం సాయంకాలం 4 గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. అదే రోజు సెమీ ఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించగా, మార్చి 23వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని నిర్వాహకులు వివరించారు. టోర్నమెంట్‌లో విజేతలకు ఆకర్షణీయమైన నగదు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతిగా రూ.20,000ను టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్ అందించనుండగా, రెండవ బహుమతిగా రూ.15,000ను టిడిపి నాయకుడు ఏఎన్‌బిఎస్ శివప్రకాష్, మూడవ బహుమతిగా రూ.10,000ను సి. మంజునాథ్ అందించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ఎంట్రీ ఫీజుగా ఒక్కో జట్టు నుంచి రూ.700 వసూలు చేయనున్నట్లు తెలిపారు. కబడ్డీ పోటీలు పెద్దహ్యాట గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి మైదానంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం 7093144891, 8297491992, 6300024892, 8688858934 నంబర్లను సంప్రదించాలని నిర్వాహకులు సూచించారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేయడానికి పలు స్పాన్సర్లు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు.

# తాగునీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం

- వైకుంఠం జ్యోతి సూచనల మేరకు చర్యలు
- బి.జి. హళ్లి గ్రామంలో 15 రోజులుగా నీటి కొరత
- ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా





**హోళగుంద, మార్చి 14 (స్ఫూర్తి పత్రిక):** హోళగుంద మండలం చిన్నహ్యాట పంచాయతీ పరిధిలోని బి.జి. హళ్లి గ్రామంలో త్రాగునీరు సరఫరా చేసే మోటారు చెడిపోవడంతో గత 15 రోజులుగా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సమస్యపై స్థానిక నాయకులు స్పందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి గ్రామానికి వెంటనే త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆమె సూచనల మేరకు గ్రామ టిడిపి నాయకులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్ర ట్యాంకర్ల ద్వారా గ్రామానికి త్రాగునీటిని సరఫరా చేశారు. దీర్ఘకాలంగా నీటి కోసం ఇబ్బంది పడుతున్న తమ సమస్యను గుర్తించి తక్షణమే నీరు అందించినందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలపై స్పందించి త్రాగునీరు అందించినందుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, క్లస్టర్ ఇంచార్జ్ వీరేంద్రలకు ధన్యవాదాలు తెలిపారు.

# హోళగుందలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం

- బస్టాండ్ వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ
- మార్పు కోసం ఏర్పడిన శక్తి జనసేన అని నాయకుల వ్యాఖ్యలు
- పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



**హోళగుంద, మార్చి 14 (స్ఫూర్తి పత్రిక):** హోళగుంద మండల కేంద్రంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని శనివారం ఘనంగా కార్యక్రమాలు నిర్వహిం చారు. మండల కన్వీనర్ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మరియు రాజకీయాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో జనసేన పార్టీ ఏర్పడిందన్నారు. ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన, సామాన్య ప్రజలకు న్యాయం కల్పించడమే పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలకు కొత్త ఆశలు నింపిన నాయకుడిగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నిలిచారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ సాధారణ ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చారని నాయకులు తెలిపారు. ప్రజల అభ్యున్నతి కోసం పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. జనసేన పార్టీ ఆశయాలు ప్రతి గ్రామానికి చేరేలా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ అశోక్, యువ నాయకులు వెంకటేష్, చిన్న, రవి తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరా, వినియోగంపై పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, వినియోగానికి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ ఇకపై తప్పనిసరిగా ఆన్‌లైన్ ద్వారానే జరగాలని, దీనివల్ల బ్లాక్ మార్కెటింగ్‌ను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే 88 శాతం మంది వినియోగదారులు ఓటీపీ ద్వారా సిలిండర్లు తీసుకుంటున్నారని, ఎవరైనా అక్రమాలకు పాల్పడితే ప్రభుత్వం, గ్యాస్ కంపెనీలు కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. గ్యాస్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల గడువు విధించినట్టు తెలిపారు. డబుల్ సిలిండర్ ఉన్న వారికి 32 రోజుల చొప్పున రీఫిల్ బుకింగ్‌పై పరిమితి విధించినట్లు మంత్రి వివరించారు. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల వల్ల గ్యాస్ సరఫరాలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ... ఆసుపత్రులు, హాస్టళ్లు, గృహ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని పయ్యావుల కేశవ్ తెలిపారు. దేశీయంగా గ్యాస్ ఉత్పత్తిని పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రిఫైనరీలను ఆదేశించిందని, ప్రస్తుతం 10 నుంచి 20 శాతం వరకు ఉత్పత్తి మన దేశంలోనే జరుగుతోందని వెల్లడించారు. హోటల్ అసోసియేషన్లతో కూడా చర్చలు జరుపుతున్నామని, వారు బొగ్గుతో నడిచే తందూరి బట్టీల వంటి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారని చెప్పారు. సోలార్ కుకింగ్ విధానాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ప్రధాన ఆలయాల్లో ఇప్పటికే స్టీమ్ కుకింగ్ అమలులో ఉందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రంలో గ్యాస్ ధరలు పెరగకుండా ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా ఇచ్చారు. సోమవారం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆర్‌టీజీఎస్ ద్వారా అన్ని బృందాలతో సమావేశమై గ్యాస్ సరఫరా పరిస్థితిని సమీక్షించనున్నారని వెల్లడించారు.

# పల్లీలు తింటే మతిమరుపు కూడా తగ్గుతుందా?



పండుగలు, వేడుకలప్పుడు బాదం, జీడిపప్పు,వాల్‌నట్స్ లాంటి గింజలను బహుమతులుగాఇవ్వడం రివాజు. కానీ, పోషకాలతో నిండిన పల్లీలను మాత్రం మనం అంతగా పట్టించుకోం.అయితే, ఖరీదైన గింజల్లో ఉండే పోషకాలన్నీపల్లీల్లో ఉంటాయన్నది నిజం. పల్లీలు మనం అనుకుంటున్నట్టు గింజల వర్గానికి చెందవు. ఇవి కంది, శనగ లాంటి కాయధాన్యాలైన లెగ్యూమ్స్ కుటుంబానికి చెందినవి.

**ఇన్ఫోగ్రాఫిక్‌ప్రొటీన్ల నిధులు**

నాణ్యమైన ప్రోటీన్లకు చవకగా అందుబాటులో ఉండే వనరులు ఏవైనా ఉన్నాయా? అంటే సమాధానం పల్లీలే. 30 గ్రాముల పల్లీల నుంచి 160 క్యాలరీల శక్తి, 7 గ్రాముల ప్రొటీన్ లభిస్తాయి. ఇతర గింజలతో పోలిస్తే మరింత ఎక్కువగా అర్జినైన్ అనే అమైనో యాసిడ్ పల్లీల ద్వారా సమకూరుతుంది. ఇది ఇమ్యూనిటీకి, గుండె ఆరోగ్యానికి హామీ ఇస్తుంది. శరీరంలో నైట్రిక్ ఆమ్లం తయారీకి అర్జినైన్ కీలకం. రక్తనాళాలను వెడల్పు చేయడం ద్వారా రక్త ప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. దీంతో గుండెపోటు ముప్పు తగ్గుతుంది.

**గుండెకు అండగా**

పల్లీల్లో కొవ్వు ఎక్కువగా ఉంటుందనేది నిజమే. అయితే అది గుండెకు మంచి చేసేదే. పల్లీల్లో ఉండే కొవ్వు.. మోనోసాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్‌కు సంబంధించింది. ఇది కొలెస్ట్రాల్ తగ్గించడంలో సాయపడుతుంది. దీనికి అదనంగా పల్లీలు గుండెకు అండగా నిలిచే యాంటి ఆక్సిడెంట్స్, విటమిన్ ఇ, ఫోలిక్ యాసిడ్‌ను కలిగి ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గించడంలో దోహదపడతాయి. పల్లీల్లో ఉండే ప్లాంట్ ఫైబర్ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో దోహదపడుతుంది.


**అల్జీమర్స్‌నూ తగ్గించగలవు**

పల్లీల్లో రెస్‌వెరట్రాల్ అనే పాలిఫినాల్ ఉంటుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. వయసు మీదపడటాన్ని వాయిదా వేస్తుంది. వీటిలో నియాసిన్ ఉంటుంది. ఇది రెస-వెరట్రాల్‌తో జతకలవడంతో పల్లీల్లో అల్జీమర్స్‌ను నివారించే శక్తి కూడా ఉంటుంది.

**చర్మానికీ మేలు**

పల్లీల్లో ఓలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంలోనూ సాయపడుతుంది. చర్మానికి మంచి చేస్తుంది.మంచి చిరుతిండి పోహా, ఉప్మా, పెరుగన్నం, పులిహోర%ొ% ఇలా వివిధ ఆహార పదార్థాల్లో పల్లీలు కలుపుకొంటే మంచిది. ఉప్పు వేయకుండా వేయించిన పల్లీలను మధ్యాహ్న సమయంలో స్నాక్స్‌గా తీసుకోవచ్చు. పల్లీల కారం అన్నంలో కలుపుకొని తిన్నా తగినన్ని పోషకాలు అందుతాయి.

# ఏఐని నమ్ముకుంటే మన తెలివి తెల్లారిపోయినట్టే




చదువుల్లో, ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో అంతటా పోటీ వాతావరణమే. ఈ పోటీ ఇప్పటివరకు మనుషుల మధ్యే! కానీ, భవిష్యత్తులో మన పోటీదారు ఎవరో తెలుసా? ఇప్పుడు మనం వాడేందుకు ఎంతగానో ఇష్టపడే ఏఐ. అవును.. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మన తెలివిని తెల్లారిపోయేలా చేస్తున్నది. మనల్ని బద్ధకస్తుల్ని చేసేస్తున్నది. ఎంతలా అంటే.. మన గురించి మనం చెప్పుకోవడం మానేసి.. ఏఐని చెప్పమనే స్థితికి వచ్చేశాం. అందుకే.. తాజాగా కొన్ని కంపెనీలు ఓ ట్విస్ట్ ఇస్తూ ప్రకటనలు జారీ చేశాయి. ఏఐతో క్రియేట్ చేసిన రెజ్యూమెలను నమ్మేంత పిచ్చోళ్లం కాదంటున్నాయి.అలా జెనరేట్ చేస్తే రిజెక్ట్ చేస్తామని కుండబద్దలు కొడుతున్నాయి. ఎందుకిలా అంటే.. “టెల్ అజ్ అబౌట్ యువర్ సెల్ఫ్?’ అని అడిగితే.. మీరు చెబుతారా? ఏఐ వచ్చి చెబుతుందా?’ అని అభ్యర్థుల్ని ప్రశ్నిస్తున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, టెక్నాలజీ, టెలికమ్యూనికేషన్స్, లాజిస్టిక్స్.. లాంటి రంగాల్లో ఈ రకమైన ఏఐ రెజ్యూమెల వడపోత పక్కాగా అమలు చేస్తున్నాయి కంపెనీలు.తమ స్కిల్స్‌ని అభ్యర్థులు స్వయంగా రాసినట్టుగా అనిపిస్తే మాత్రమే ఆ రెజ్యూమెలను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. ఏఐ టూల్స్‌తో డెవలప్ చేసినవి బుట్టదాఖలు చేస్తున్నాయి. కొన్ని సర్వేల ప్రకారం ఏఐ టూల్స్ వాడి రెజ్యూమెలు రాస్తున్నవారి శాతం పెరుగుతున్నదట. అమెరికాలో 28 శాతం మంది ఏఐని విరివిగా వాడుతున్నారట. జెనరేషన్ ‘జెడ్’ ఏఐ టూల్స్ వాడకంలో ముందు వరుసలో నిలుస్తున్నది.ఈ నేపథ్యంలో వ్యక్తిగత విషయాలను వెల్లడించడానికి కూడా ఏఐపై ఆధారపడుతున్న వాళ్లలో ఏపాటి స్కిల్స్ ఉంటాయో అన్న అనుమానం కొద్దీ.. కంపెనీలు కాస్త కఠినంగానే వ్యవహరిస్తున్నాయి. ఏది ఏమైనా.. కెరీర్‌కి కీలకమైన రెజ్యూమెను క్రియేట్ చేయడంలో ఏఐ సాయం తీసుకున్నప్పటికీ చివరగా.. మీరే క్షుణ్ణంగా రీరైట్ చేసుకుని స్పష్టంగా, సెన్సిబుల్‌గా ఉండేలా జాగ్రత్తపడటం అవసరం!

# ప్యాకెట్ పాలను ఎక్కువ సేపు మరిగిస్తే జరిగేది ఇదే



ఇంటర్నెట్ డెస్క్: పాలను చాలా మంది ఇష్టంగా తాగుతారు. ఒకప్పుడు నేరుగా గెదేలు, ఆవులు ఉన్న వారింటికి వెళ్లి పాలు తెచ్చుకునే వారు. ఇప్పుడు పరిస్థితులు మారాయి. గ్రామాల్లోకి సైతం పాల ప్యాకెట్లు వచ్చాయి. ఇక పట్టణాలు, నగరాల విషయానికి వస్తే చెప్పనవసరం లేదు. కొన్ని అసాధారణ పరిస్థితుల్లో అప్పుడే పుట్టిన పిల్లలకు సైతం ప్యాకెట్ పాలు పటిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. మరి అలాంటి ప్యాకెట్ పాలను ఎంత సేపు మరిగించాలో మీకు తెలుసా. ఎక్కువ సేపు మరిగిస్తే జరిగే అనర్థాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**పాలలో అనేక పోషకాలు..**

పాలలో అనేక పోషక విలువలు ఉంటాయని మనకు తెలుసు. ఇందులో ఉండే క్యాల్షియం మన ఎముకలను దృఢంగా చేస్తుంది. అందుకే చిన్నపిల్లలు, వృద్ధులకు ప్రతిరోజూ ఒక గ్లాసు చొప్పున కుటుంబసభ్యులు ఇస్తుంటారు. దీంట్లో ఉండే పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ప్యాకెట్ పాలు వాడే వారు వాటిని ఎక్కువ సేపు మరిగించకూడదని డైటీషియన్లు చెప్తున్నారు. అలా మరిగించడం వల్ల వాటిలోని పోషకాలు, విటమిన్లు నశిస్తాయని చెప్తున్నారు.

**ఎక్కువ సేపు మరిగిస్తే ఏం జరుగుతుంది?**

పాలను ప్యాక్ చేయడానికి ముందు పాశ్చరైజ్ చేస్తారు. అంటే 71డిగ్రీల సెల్సియస్ వద్ద వాటిని వేడి చేసి మళ్లీ సున్నా డిగ్రీల వద్ద చల్లబరుస్తారు. ఆ తర్వాత వాటిని ప్రాసెస్ చేసి ప్యాకింగ్ చేస్తారు. దీని వల్ల వివిధ రకాల అనారోగ్యాలు, వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా చనిపోతుంది. ఈ విధానంలో మైక్రో ఆర్గానిజంల సంఖ్య గణనీయంగా తగ్గించి పాలను వాడుకునేందుకు అనువుగా మారుస్తారు. ఇలాంటి పాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. అయితే ఇంతకు ముందు మనం చెప్పుకున్నట్లు 71డిగ్రీల సెల్సియస్ వద్ద వేడి చేసి చల్లబరిచిన పాలను మళ్లీ మనం అతిగా వేడి చేస్తే అందులోని పోషక విలువలు దెబ్బతింటాయని నిపుణులు చెప్తున్నారు.

**ఐదు నిమిషాలకు మించి వద్దు..**

అందుకే ప్యాకెట్ పాలను వాడేవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పాలు పొయ్యి మీద పెట్టి ఇతరత్రా పనులు చేయవద్దు. అక్కడే ఉండి ఐదు నిమిషాలపాటు వేడి చేస్తే సరిపోతుంది. ఐదు నిమిషాలకు మించి వాటిని వేడి చేయవద్దు. అంతేకాకుండా ఏ రోజు ప్యాకెట్ పాలను ఆ రోజే వాడుకోవడం మంచిది.

# గతంలో పేర్లు మార్చుకున్న దేశాలివే



ఇండియా పేరు మారబోతున్నదా? మన దేశాన్ని కేవలం భారత్ అని మాత్రమే పిలవాలా? ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ ఊహాగానాలు దేశవ్యాప్తంగా హాట్‌టాపిక్‌గా మారాయి. రాజ్యాంగ సవరణ ద్వారా ఇండియా పేరును భారత్‌గా మార్చేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతోందనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో అసలు ఒక దేశం పేరును అంత సులువుగా మార్చేయొచ్చా? గతంలో ఏ దేశాలైనా తమ పేర్లను మార్చుకున్నాయా? వంటి వివరాలను ఇప్పుడు చూద్దాం..

**తుర్కియే**

ఈమధ్యకాలంలో పేరు మార్చుకున్న దేశం తుర్కియే. 2022లో ఐక్యరాజ్యసమితి ఆమోదంతో టర్కీ అని ఉన్న తమ దేశం పేరును తుర్కియేగా మార్చుకుంది. ఇలా పేరు మార్చుకోవడం వెనుక ఒక కారణం ఉంది. అదేంటంటే.. టర్కీ అంటే ఫెయిల్యూర్, మూరు?డు, సిల్లీఫెలో అని ఇంగ్లిష్‌లో అర్థం వస్తుంది. దీంతో తక్కువ చేసేలా ఉన్న పేరును మార్చుకోవాలని భావించారు. దీంతో తుర్కుల సంస్కృతి, సంప్రదాయాలు, నాగరికత, విలువలకు అద్దంపట్టేలా ఉన్న తుర్కియే పేరును ఖరారు చేసుకున్నారు.

**శ్రీలంక**

మన పొరుగున ఉన్న శ్రీలంక దేశానికి కూడా గతంలో చాలా పేర్లు ఉండేవి. విజయ అనే రాజు పాలించినపన్పుడు ఆ దేశాన్ని తంబపన్నీ అని పిలిచేవారు. దీన్నే రామాయణంలో లంక అని పేర్కొన్నారు. తమిళులు ఈలం అని పిలిచేవారు. ఇలా ఎన్ని పేర్లు ఉన్నప్పటికీ క్రీ.శ.993 తర్వాత కోలా వంశస్థుల పాలనలో ముమ్మిడి కోలమండలంగా ప్రాచుర్యం పొందింది. గ్రీక్ భౌగోళిక శాస్త్రవేత్తలు టాప్రోబానా అని.. పర్షియన్లు, అరబ్‌లు సారాందాబ్ అని పిలిచేవారు. అయితే 1505లో పోర్చుగీస్ చేతుల్లోకి వెళ్లిన తర్వాత మాత్రం వాళ్లు సీలోన్ అని పేరు పెట్టారు. ఆ తర్వాత బ్రిటీషర్స్ కూడా అదే పేరును కంటిన్యూ చేశారు. ఆంగ్లేయుల ఆధిపత్యం నుంచి బయటపడిన తర్వాత 1972లో సీలోన్ అనే పేరును శ్రీలంకగా మార్చుకున్నారు.

**మయన్మార్‌జి**

మన దేశానికి పక్కనే ఉన్న మయన్మార్‌ను గతంలో బర్మా అని పిలిచేవారు. ఇక్కడి బర్మన్ ప్రజలు మాట్లాడే భాషను బర్మీస్/మైన్మ/బామ అని అంటారు. దీంతో ఆ దేశాన్ని బర్మా అని పిలిచేవారు. అయితే ప్రజాస్వామ్య పాలనను అణిచివేసిన అనంతరం ఒక ఏడాది తర్వాత అంటే.. 1989లో మిలటరీ లీడర్లు హఠాత్తుగా బర్మా పేరును మయన్మార్‌గా మార్చేశారు.

**చెకియాజి**

చెకియా కంటే చెక్ రిపబ్లిక్ అంటేనే చాలామందికి తెలుసు. ఈ దేశాన్ని మొదట్లో బోహెమియా అని పిలిచేవారు. ఈ దేశానికి అప్పట్లో స్లావిక్ తెగ నాయకుడు చెక్ వచ్చి స్థిరపడ్డారు. ఈ తెగ వాళ్లు మాట్లాడే భాషను కూడా చెక్ అనే పిలిచేవారు. అయితే 1918లో ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది.

# రంజాన్ పవిత్రతకు ప్రతీకగా ఎల్లార్తిలో ఇఫ్తార్ విందు





- సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాట్లు
- హజరత్ షేక్షావలి, షాషావలిద దర్గా వద్ద కార్యక్రమం
- ముస్లిం సోదరులతో ఐక్యత సందేశం
- సామరస్యానికి నిదర్శనంగా ఇఫ్తార్ విందు

**హొళగుంద, మార్చి 14 (స్ఫూర్తి పత్రిక):** హొళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆధ్వర్యంలో హజరత్ షేక్షావలి, హజరత్ షాషావలి దర్గా సన్నిధానంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లిం సోదరుల కోసం ప్రత్యేకంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి వారికి ఆతిథ్యం అందించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రంజాన్ మాసం ఆధ్యాత్మికత, క్రమశిక్షణ మరియు సహనానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం నెలకొనాలని ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేస్తారని తెలిపారు.ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. గిరి మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు పాటించే ఉపవాస దీక్షలు సమాజ శ్రేయస్సు కోసం అని పేర్కొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాలు మత సామరస్యాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామస్థులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని ఇఫ్తార్ విందును విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో దరగప్ప, దాదావలి, రవి, షేక్షావలి, మెహబూబ్, జవీద్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే సమాజ అభివృద్ధి సాధ్యం : మంజుల పత్తిపాటి

- యాదగిరిగుట్టలో తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం
- సమాజ గౌరవాన్ని కాపాడాలంటే ఐక్యత అవసరం అని పిలుపు
- కొత్త తరం భవిష్యత్తు కోసం సంఘం బలపడాలని సూచన
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న సంఘ నాయకులు, సభ్యులు







**యాదగిరిగుట్ట, మార్చి 14 (స్ఫూర్తి పత్రిక):** యాదగిరిగుట్టలోని రెడ్డి సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణకు చెందిన ప్రముఖ మహిళా నాయకురాలు, సామాజిక కార్యకర్త మరియు కవయిత్రి మంజుల పత్తిపాటి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరణం సమాజానికి గొప్ప చరిత్ర ఉందని, ఒకప్పుడు గ్రామాల్లో ప్రజలకు న్యాయం చెప్పిన వర్గంగా కరణాలు నిలిచారని పేర్కొన్నారు. గ్రామ పాలనలో కీలక పాత్ర పోషించిన ఈ సమాజం గతంలో విశేష గౌరవం పొందిందని గుర్తుచేశారు.కాలక్రమేణా సమాజంలో ఐక్యత తగ్గిపోవడం వల్ల కరణం సమాజ ప్రభావం తగ్గిపోయిందని ఆమె అన్నారు. ఒకప్పుడు సమాజం పులిలా బలంగా నిలిచిందని, కానీ ప్రస్తుతం ఐక్యత లేకపోవడం వల్ల ఆ స్థాయి తగ్గిపోయిందని వ్యాఖ్యానించారు. మన మధ్య విభేదాలు పెరగడం సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారిందని పేర్కొన్నారు.ఒకరి బాధ అందరి బాధగా భావించాలి. ఒకరి విజయం అందరి విజయంగా భావించినప్పుడు మాత్రమే సమాజం ముందుకు సాగుతుంది” అని ఆమె పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసి పనిచేస్తేనే భవిష్యత్ తరాలకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు.ఈ సమావేశం కేవలం ప్రస్తుత తరానికి మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా నిలవాలని ఆమె సూచించారు. సమాజం ఐక్యంగా ఉంటే చరిత్ర మళ్లీ ప్రకాశిస్తుందని, ఐక్యతే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి అని అన్నారు.మహిళల పాత్ర కూడా సమాజ నిర్మాణంలో కీలకమని ఆమె పేర్కొన్నారు. కుటుంబాన్ని నిలబెట్టే మహిళలే సమాజాన్ని బలపరచగలరని అన్నారు. అందువల్ల సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశాన్ని నిర్వహించేందుకు కృషి చేసిన తెలంగాణ కరణం నియోగ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రాంప్రసాద్ రావును ఆమె అభినందించారు. ఆయన నాయకత్వంలో సమాజం మరింత బలపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చకిలం అనిల్ కుమార్, చందుపట్ల వెంకటేశ్వర రావు, కరణం నాయకులు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ఇక ‘టోల్’ తీసే బాధ్యత మహిళలకే..

న్యూఢిల్లీ: నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (చీనాూ×) సంచలన నిర్ణయం తీసుకుంది. మహిళా సాధికారతకు బాటలు వేస్తూ, టోల్ ప్లాజాల వద్ద పెద్ద ఎత్తున మహిళా ఉద్యోగులను నియమించనున్నట్లు ప్రకటించింది. మీడియాకు అందిన వివరాల ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న 1,140కి పైగా టోల్ ప్లాజాల వద్ద సుమారు 5,100 మంది మహిళలను పగటిపూట షిఫ్టుల్లో నియమించనున్నారు.నేషనల్ హైవేస్ అథారిటీ నిర్ణయంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు చెందిన మహిళలకు నూతన ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. హైవే మౌలిక సదుపాయాల రంగంలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడం, వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం. టోల్ బూత్‌ల వద్ద మహిళా సిబ్బంది ఉండటం వల్ల వాహనదారులకు మరింత మర్యాదపూర్వకమైన సేవలు అందుతాయని నేషనల్ హైవేస్ అథారిటీ భావిస్తోంది.సాధారణంగా టోల్ ప్లాజాల వద్ద సిబ్బందికి, ప్రయాణికులకు మధ్య జరిగే వాగ్వాదాలను తగ్గించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. ప్రశాంతమైన, వృత్తిపరమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ నిర్ణయం తీసుకునే ముందు నేషనల్ హైవేస్ అథారిటీ పలు కీలక భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపింది.

# మూత్రంలో రక్తం వస్తే కిడ్నీల్లో ఫిల్టర్లు దెబ్బతిన్నట్లేనా



కిడ్నీలు.. మన శరీరంలోని విషతుల్యమైన పదార్థాలను వడపోసి మూత్రం ద్వారా బయటికి పంపుతాయి. హార్మోన్లు, ఎంజైమ్స్ విడుదలలో కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి మనిషికీ చిక్కుడు గింజ ఆకారంలో రెండు మూత్రపిండాలు ఉంటాయి. ఒక్కో మూత్రపిండంలో 10 లక్షల నుంచి 12 లక్షల ఫిల్టర్లు ఉంటాయి. రక్తాన్ని వడపోస్తూ అందులోని వ్యర్థాలను తొలగించడమే వీటి పని. ఈ ప్రక్రియలో భాగంగా కొంత ప్రొటీన్ మూత్రం ద్వారా బయటికి వెళ్తుంది. ఈ ప్రొటీన్ ఎక్కువ మోతాదులో బయటికి వెళ్లినప్పుడు కిడ్నీలు ‘గ్లోమెరులార్’ వ్యాధికి గురవుతాయి. తీవ్రంగా దెబ్బతింటాయి కూడా. ఈ వ్యాధికి సంబంధించి లోతైన పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రస్తుతం అత్యాధునిక ఔషధాలు, సమర్థమైన చికిత్సా పద్ధతులు అందుబాటులో ఉన్నాయి.రక్తాన్ని వడపోయడంలో అత్యంత కీలకపాత్ర పోషిస్తాయి కిడ్నీలు. వాటిలోని సూక్ష్మమైన రక్తనాళికలు ఒక గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. ఆ సముదాయాన్నే ‘గ్లోమెరులార్స్’ అంటారు. వాడుక భాషలో ‘ఫిల్టర్స్’ అనీ పిలుస్తారు. ఒక్కో కిడ్నీలో 10లక్షల నుంచి 12లక్షల వరకు గ్లోమెరులార్స్ ఉంటాయి. తక్కువ బరువుతో పుట్టే పిల్లల్లో జన్మతః ఫిల్టర్లు తక్కువ సంఖ్యలో ఉంటాయి. వయసు పెరుగుతున్నప్పుడు కూడా ఫిల్టర్ల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.అయినా కిడ్నీల పనితనంలో ఎలాంటి మార్పూ ఉండదు. ఏదైనా కారణం వల్ల ఈ ఫిల్టర్లు దెబ్బతిన్నప్పుడు, మూత్రం ద్వారా ఎక్కువ మోతాదులో ప్రొటీన్ బయటికి వెళ్లిపోతుంది. దీనివల్ల కిడ్నీలు దెబ్బ తింటాయి. సాధారణంగా, ఎవరికైనా 20-50 మిల్లీగ్రాముల ప్రొటీన్ మూత్రంలో పోవడం సహజమే. అంతకు మించి.అంటే, ఒక గ్రాము లేదా అంతకంటే ఎక్కువ వెళ్లిపోతే మాత్రం సదరు రోగికి కిడ్నీ సమస్యలు ఉన్నాయనిచెప్పవచ్చు.మూడు గ్రాములకు మించి ప్రొటీన్ విడుదలైనప్పుడు దాన్ని ‘నెఫ్రోటిక్ సింద్రోమ్’ అంటారు. ఈ రుగ్మత అప్పుడే పుట్టిన పిల్లల నుంచి వృద్ధుల వరకు ఏ వయసు వారికైనా రావచ్చు. రక్తంలో ప్రొటీన్ అనేది చాలా అవసరం. మోతాదుకు మించి బయటికి పోయినప్పుడు కిడ్నీలు విఫలం అవుతాయి. ‘గ్లోమెరులార్’ వ్యాధి తత్వమే ఇది. ఫలితంగా అనేకానేక రుగ్మతలు చుట్టుముడతాయి. గ్లోమెరులార్ వ్యాధులు ప్రధానంగా పది రకాలు. అందులో ఎక్కువ శాతం కనిపించేవి.ఇది నిపుణులు మొట్టమొదట గుర్తించిన గ్లోమెరులార్ వ్యాధి. దీనిపై ప్రపంచవ్యాప్తంగా అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. కొంతమందిలో ఈ జబ్బు సోకిన వెంటనే, అతి వేగంగా ముదురుతుంది. వ్యాధిని గుర్తించేలోపే జరగరాని నష్టం జరిగిపోతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల్లో 70 శాతం మందికి ఐజీఏ నెఫ్రోపతి వల్లనే మూత్రపిండాలు దెబ్బతింటాయి. ఈ మధ్యకాలంలో యువత సైతం ఈ వ్యాధి బారిన పడుతున్నది.



సాధారణంగా రుగ్మత లక్షణాలు పైకి పెద్దగా కనిపించవు. దీంతో వ్యాధి తీవ్రతను చాలామంది ఆలస్యంగా గుర్తిస్తారు.అప్పటికే కిడ్నీలు విఫలం అయిపోయి ఉంటాయి. ముఖ్యంగా ఈ వ్యాధి వల్ల రక్తపోటు పెరుగుతుంది. అందుకని, నలభై ఏండ్లలోపు వారిలో అధిక రక్తపోటు సమస్యలు కనిపిస్తే.. వెంటనే మూత్రపిండ పరీక్షలు చేయించుకోవాలి. ప్రొటీన్, ఎర్ర రక్తకణాలు మూత్రంలో ఎక్కువగా పోతున్నట్టు గుర్తిస్తే గ్లోమెరులార్ రుగ్మతతో బాధపడుతున్నట్టు అనుమానించాల్సి ఉంటుంది. సాధారణంగా రక్తంలో క్రియాటిన్ **1.2** ఎంజీ ఉండాలి. అలా కాకుండా 1.3 లేదా అంతకంటే ఎక్కువ ఉంటే కిడ్నీ సమస్య ఉన్నట్టు.

**2.** మెంరబ్రేనస్ నెఫ్రోపతి

ఐజీఏ నెఫ్రోపతి తరువాత ఎక్కువగా కనిపించే కిడ్నీ వ్యాధి. ఇది కూడా స్త్రీ, పురుషులు ఇద్దరిలో రావచ్చు. దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది.

**3.** ల్యూపస్ నెఫ్రోపతి

మహిళల్లో ఎక్కువగా వచ్చే వ్యాధి. అందుకని వారిలో రక్తపోటు అకస్మాత్తుగా పెరిగిపోతే .. వెంటనే కిడ్నీ పరీక్షలు చేయించడం ఉత్తమం. మూత్రంలో ప్రొటీన్ ఎక్కువ మోతాదులో పోతున్నట్లు నిర్ధారణ జరిగినా కూడా.. కిడ్నీ సమస్యగా గుర్తించి

తదుపరి పరీక్షలు చేయించాలి. వ్యాధి దశను కచ్చితంగా గుర్తించి, చికిత్స అందించాలి.

**4.** ఎంసీడీ నెఫ్రోపతి

మినిమల్ చేంజ్ డిసీజ్.. ఎంసీడీ నెఫ్రోపతి అనేది చిన్నపిల్లల్లో వచ్చే కిడ్నీ వ్యాధి. తొలిదశలోనే కనిపెట్టి, కచ్చితమైన వైద్యం చేయించాలి.

**5.** అమైలైడోసెస్ నెఫ్రోపతి

ఈ వ్యాధి వృద్ధుల్లో ఎక్కువగా వస్తుంది. నలభై దాటిన తరువాత కనీసం సంవత్సరానికి ఒక సారైనా కిడ్నీ పనితీరు పరీక్షలు చేయించుకోవాలి.

**6.** ఎక్లాంప్సియా నెఫ్రోపతి

ఇది గర్భిణులలో వస్తుంది. వారిలో అకస్మాత్తుగా రక్తపోటు పెరిగిపోతుంది. అందుకే, అసాధారణంగా పెరిగే బీపీని నిర్లక్ష్యం చేయకూడదు.

**అందుబాటులోని చికిత్సలు..**

వ్యాధి ప్రారంభ దశ అయితే.. మందులతో చికిత్స చేయవచ్చు. మొదటి దశలో ఉన్నప్పుడు మాత్రమే ఇవి మంచి ఫలితాలను ఇస్తాయి. వ్యాధి రెండో దశకు చేరితే డయాలసిస్ చేయాల్సి ఉంటుంది. వ్యాధి చివరి దశ లేదా మూడో దశకు చేరితే.. కిడ్నీ మార్పిడి ఒక్కటే మార్గం.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool | Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com